క్లుప్తంగా

మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

శివ్వంపేట(నర్సాపూర్): ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గంగాయిపల్లిలో బుధవారం రాత్రి జేసీబీతో మట్టి తవ్వకాలు చేస్తు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు తవ్వకాల ప్రాంతానికి వెళ్లగా.. మట్టిని తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ట్రాక్టర్లు సీజ్

పాపన్నపేట(మెదక్): ఎలాంటి అనుమతులు లేకుండా బుధవారం రాత్రి మంజీర నది నుంచి ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు పాపన్నపేట ఎస్సై నరేశ్ తెలిపారు. మండల పరిధిలోని ఎంకెపల్లి శివారులోని మంజీర నుంచి ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

బీజేపీ పట్టణ నూతన కార్యవర్గం

రామాయంపేట(మెదక్): బీజేపీ పట్టణ శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్షుడు భానుచందర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సతీశ్‌రావు, టంకరి లింగం, కుమ్మరి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా అవినాశ్‌రెడ్డి, కార్యదర్శులుగా రొయ్యల వినయ్, సంతోష్, యువమోర్చా పట్టణాధ్యక్షుడిగా పోచమ్మల కన్నయ్య, ఓబీసీ మోర్చా పట్టణాధ్యక్షుడిగా నాగరాజు, కిసాన్‌మోర్చా పట్టణాధ్యక్షుడిగా బైరం సిద్ధంరాంలు, మహిళా మోర్చా పట్టణాధ్యక్షురాలిగా గావు రాధికను ఎన్నుకున్నారు. దళిత మోర్చా పట్టణాధ్యక్షుడిగా కొత్తపల్లి ప్రవీణ్, గిరిజన మోర్చా పట్టణాధ్యక్షుడిగా గుగులోత్ భాస్కర్, పట్టణ కార్యవర్గ సభ్యులుగా సందీప్, నిమ్మల స్వామిని ఎన్నుకున్నారు.

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ



హెచ్‌ఎం నవీన్‌కుమార్‌కు ప్రింటర్ అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలంలోని రామంతపూర్‌తండా ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు, ఉపాధ్యాయుల సౌకర్యార్థం జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రింటర్‌ను బహూకరించారు. సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ గురువారం హెచ్‌ఎం నవీన్‌కుమార్, ఉపాధ్యాయులకు రూ.10 వేలు విలువ జేసే ప్రింటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులను ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఉదయశ్రీ, జీఎంఆర్ విద్యా వాలంటీర్స్ హిమబిందు, పోచాలు పాల్గొన్నారు.

దాడిని ఖండిస్తున్నాం

ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నిజాంపేట(మెదక్): నిజాంపేట గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ కొమ్మాట బాబుపై దాడి చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. నిజాంపేట గ్రామ ఒక దళిత తాజా మాజీ ఉపసర్పంచ్‌పై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ దాడిపై పోలీసులు వెంటనే సమగ్ర విచారణ జరిపి దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ముత్యాల భూపాల్, రాష్ట్ర కార్యదర్శి ఎర్రలింగం, రాజమల్లు, పిల్లుట్ల రాములు, దప్పు శ్రీనివాస్, ఎల్లయ్య, కొమ్మట సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ జాతర ప్రారంభం



ఆలయంలో విశేష అలంకరణలో నల్లపోచమ్మ



గ్రామంలో నుంచి పసుపు బొట్టు ఎదుర్కొస్తున్న గ్రామస్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల పరిధిలోని తునికి నల్లపోచమ్మ జాతర ఘనంగా ప్రారంభం అయింది. గురువారం ఈఓ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శివ్వప్ప, రాజేశ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు గ్రామంలోని వతన్‌దారులను ఇంటివద్ద నుంచి మేళ తాళాలతో బొట్టు, పసుపు ఎదుర్కొళ్లు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలు, విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఈఓ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు నీటి వసతి, ఇతర ఏర్పాట్లు కల్పించామని చెప్పారు. ఎండ వేడిమి అధికంగా ఉండటంతో ఆలయం వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా చలువ పందిరి ఏర్పాటు చేశామన్నారు. ఎస్‌ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండు వైపుల పోలీసులు చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి బందోబస్త్ చేశారు. వైద్యసిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఆలయ అధికారులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పర్వతాలు, ప్రభాకర్‌చారి, లక్ష్మీనారాయణ తదితరులు ఏర్పాట్లు చేశారు.

స్వచ్ఛమైన తాగునీటిని అందించాలి

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విజయభాస్కర్



క్లోరినేషన్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పెద్దశంకరంపేట(మెదక్): ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విజయ్‌భాస్కర్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, మిషన్ భగీరథ వాటర్‌మెన్‌లకు తాగునీటి షాంపిల్స్ సేకరణపై అవగాహన కల్పించారు. ఆయా ట్యాంకుల నుంచి మూడు రకాలుగా షాంపిల్స్‌ను సేకరించి, రికార్డులో పొందుపర్చాలన్నారు. క్లోరినేషన్ తప్పకుండా చేపట్టాలని, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీలకు క్లోరోసిప్ పరికరాలను అందజేశారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఈ రమేశ్, ల్యాబ్ సిబ్బంది రమేశ్, వర్క్ఇన్స్‌పెక్టర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి



చిట్కుల్‌లో ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఆనంద్

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఉపాధికూలీ పనులు బాగానే జరుగున్నప్పటికీ, కూలీల సంఖ్య మరింత పెంచాలని ఎంపీడీఓ ఆనంద్ అన్నారు. గురువారం ఆయన చిలప్‌చెడ్ మండలం చిట్కుల్ గ్రామంలో గల పల్లె ప్రకృతి వనం, నర్సరీలతో పాటు ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవితాపం కారణంగా పల్లె ప్రకృతివనం, నర్సరీల్లో మొక్కలు వాడిపోకుండా రోజుకు రెండు సార్లు నీళ్లు పట్టాలన్నారు. వర్షకాలం ప్రారంభమయ్యే నాటికి మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని వివరించారు. అదేవిధంగా ఉపాధికూలీలు తమ పనుల కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు బహిరంగ క్షమాపణ చెప్పాలి



మెదక్‌జోన్: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



చిన్నశంకరంపేట(మెదక్): మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్దన్

మెదక్‌జోన్: బీఆర్‌ఎస్ నేత మామిళ్ల ఆంజనేయులు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌పై చేసిన అనుచిత వాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు సురేందర్‌గౌడ్, జీవన్‌రావు, రాజిరెడ్డి హెచ్చరించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ... గడిచిన పది ఏళ్ల కాలంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలన్నారు. గతంలో మామిళ్ల ఆంజనేయులు కాంగ్రెస్‌లో కొనసాగుతూ పద్మాదేవేందర్ రెడ్డి, హరీశ్‌రావును తిట్టిన విషయాలను గుర్తు చేశారు. డబ్బుల కోసం పార్టీమారి ఎమ్మెల్యేపై అనుచిత వాఖ్యలు చేస్తుంటే చూస్తు ఊరుకునే ప్రసక్తే లేదని మండిపడ్డారు. ఈ విషయంపై విచారణ జరిగిపించి తగు శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి, బొజ్జ పవన్, దేమ యాదగిరి, రమేశ్‌రెడ్డి, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లిపై అనుచిత వ్యాఖ్యలు సరికావు

చిన్నశంకరంపేట(మెదక్): మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మైనంపల్లి హన్మంతరావుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్దన్ అన్నారు. గురువారం నార్సింగి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చి వంద రోజుల కాకముందే ఎమ్మెల్యేపై ఇష్టానుసారం మాట్లాడుతూ.. దూషించడం మంచి పద్ధతికాదన్నారు. బీఆర్‌ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు చేసిదేమిలేదన్నారు. ఎమ్మెల్యేపై ఇష్టానుసారం మాట్లాడితే బాగుండదని హెచ్చరించారు. వెంటనే ఎమ్మెల్యేకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బాలాజి, నర్సింలుగౌడ్, మల్లేశం ఉన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు

తూప్రాన్: వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు అయిన సంఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని యావపూర్ గ్రామానికి చెందిన సతీష్ అనే యువకుడు బైక్‌పై చేగుంట వైపు నుంచి తూప్రాన్ వస్తున్న క్రమంలో నాగులపల్లి చౌరస్తా వద్ద బైక్ అదుపుతప్పి తలకు తీవ్ర గాయాలయ్యాయి. మరో ఘటన ఘనపూర్ గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రాజయ్య రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజయ్య తలకు తీవ్రగాయాలు అయ్యాయి. 108 వాహనంలో ప్రభుత్వా సుపత్రికి తరలించారు. ప్రమాదాల్లో గాయపడిన ఇద్దరికి తలకు తీవ్రగాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

చదువుతో పాటు సమాజసేవ

గజ్వేల్‌రూరల్: విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో భాగస్వాములు కావాలని గజ్వేల్ ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ధర్మారెడ్డిపల్లిలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1 స్పెషల్ క్యాంప్‌ను ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయభాస్కర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గణపతిరావు, అధ్యాపకులు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటేశం, ఎంపీటీసీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

వర్గల్‌లో కొలువైన చంద్రమౌళీశ్వరుడు

వర్గల్(గజ్వేల్): వర్గల్ శ్రీవిద్యాసరస్వతి క్షేత్రంలో శ్రీచంద్రమౌళీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం ఉదయం భక్తుల జయజయధ్వానాలు, వేద మంత్రోచ్ఛరణల మధ్య గురుమదనానంద పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతి యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ చేశారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖర సిద్ధాంతి ఆధ్వర్యంలో వేదపండితులు నరసింహమూర్తి, ఉమామహేశ్వరశర్మ పరివారం స్థాపిత దేవతాపూజలు, గర్తన్యాసాది వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. నూతన ఆలయంలో కొలువైన శ్రీచంద్రమౌళీశ్వరుని భక్తులు దర్శించి పూజలు చేశారు. ఆలయ నిర్మాణదాత అనిల్, అర్చన దంపతులను చంద్రశేఖర సిద్ధాంతి ఆలయం తరపున ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో సంతాన మల్లికార్జున క్షేత్ర వ్యవస్థాపకుడు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ, ఆలయ కమిటీ ప్రతినిధులు యాయవరం రాజశేఖర శర్మ, దాచేపల్లి వెంకటకృష్ణ, ఇర్రి మల్లారెడ్డి, గంగిశెట్టి సుధాకర్‌గుప్త, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



టి.లింగంపల్లి వద్ద లీకేజీ అవుతున్న నీళ్లు

పైపులైన్ లీకేజీ

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విజయభాస్కర్

రేగోడ్(మెదక్): మండలంలోని టి.లింగంపల్లి సమీపంలో తాగునీటి సరఫరా పైపులైన్ లీకేజీ అయిందని గ్రామస్తులు గురువారం తెలిపారు. లీకైన నీళ్ల కలుషితం అవుతున్నాయని, సుమారు వారం రోజులు అవుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. కలుషితమైన నీళ్లను తాగితే వ్యాధులు వచ్చే ప్రమాదం లేకపోలేదని చెప్పారు. కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవికుమార్‌ను వివరణ కోరగా.. నెదర్లాండ్ అటిష్టెడ్ పోగ్రాం (ఎన్‌ఏపీ) పథకం పైపులు ఉండొచ్చని తెలిపారు. పరిశీలించి లీకేజీని సరి చేయిస్తానని చెప్పారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

మైనంపల్లి హన్మంత్ రావు



బాచారంలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మైనంపల్లి హన్మంత్‌రావు

పాపన్నపేట(మెదక్): బాచారం బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు హామీ ఇచ్చారు. గురువారం ఆయన బాచారం గ్రామానికి వచ్చి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధిత వ్యక్తులకు మంచి చికిత్స అందించాలని సంగారెడ్డి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ అనిల్ కుమార్‌ను ఫోన్ ద్వారా కోరారు. అందుకు ఆయన బదులిస్తు, బాధితులను స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. అందరి పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ప్రతీ కుటుంబానికి తన వంతు సహాయం చేస్తానని స్పష్టం చేశారు. ఆయన వెంట ఏడుపాయల మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు గౌస్, ఎంపీటీసీ శ్రీనివాస్, శ్రీనివాస్ చౌదరి, పవన్, పరశురాం, నరేందర్‌గౌడ్, కిషన్ రెడ్డి ఉన్నారు.

పార్టీ నాయకులను కలిసిన కాంగ్రెస్ అభ్యర్థి



నీలంమధును సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్: కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలంమధు గురువారం పార్టీ నాయకులను కలిశారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయానికి నీలం మధు వచ్చి అక్కడ ఉన్న నాయకులను మర్యాద పూర్వకంగా కలిసి పలువురిని సన్మానించారు. కాగా పార్టీ అధిష్ఠానం నీలంమధును అభ్యర్థిగా ప్రకటించినందున డీసీసీ తాత్కాలిక అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ రాజిరెడ్డితో పాటు పలువురు నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనను పార్టీ మెదక్ స్థానానికి అభ్యర్థిగా ప్రకటించినందున పార్లమెంటు స్థానం పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని పార్టీ నాయకులను మర్యాద పూర్వకంగా కలుస్తున్నానని, అందులో భాగంగా నర్సాపూర్ వచ్చానని తెలిపారు.

విద్యార్థులతో నీరు మోపిస్తున్న టీచర్లు



రాజ్యాతండాలో బోరు నుంచి నీళ్లు తీసుకెళ్తున్న విద్యార్థులు

చిన్నశంకరంపేట(మెదక్): పాఠశాలకు చదువుకునేందుకు వస్తున్న విద్యార్థులతో వ్యవసాయ బోరు నుంచి పాఠశాలకు నీరు మోపిస్తున్న వైనం మండలంలోని కామారం రాజ్యాతండాలో చోటు చేసుకుంది. నిత్యం పాఠశాల విద్యార్థులతో బోరు మోటార్ నుంచి బిందెలతో నీళ్లు మోపిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. నీటి కోసం బోరు వద్దకు వచ్చే క్రమంలో ఏదైన జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. చదువుకునేందుకు వచ్చే విద్యార్థులతో పనులు చేయించడమేమిటని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యా శాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు.

రామాయంపేటలో నేటి నుంచి పెద్దమ్మ జాతర



పెద్దమ్మ ఆలయం



ఆలయంలో కొలువైన అమ్మవారు

రామాయంపేట(మెదక్): రామాయంపేటలోని పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం ఈనెల 29, 30 తేదీల్లో నిర్వహించనున్నారు. 29న బోనాల ఊరేగింపు, ఒగ్గు కథా కాలక్షేపం, 30న అన్నదానం, బండ్ల ఊరేగింపు, ఇతర కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు ముదిరాజ్ సంఘం వారు తెలిపారు. ఈ ఉత్సవాలకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, ఇతర నాయకులు హాజరవుతారన్నారు.

కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలు

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక: వంద రోజుల కాంగ్రెస్ పాలనలో ఎండిన పంటలు, కరెంట్ కోతలే మిగిలాయని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం దుబ్బాకలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి మెదక్ జిల్లా గులాబీ అడ్డా అని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. శుక్రవారం దుబ్బాక నియోజకవర్గ బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం పట్టణంలోని రజనీకాంత్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందన్నారు. సమావేశానికి ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ హాజరవుతున్నారన్నారు.

సేంద్రియ సాగులో బయోచార్‌పాత్ర కీలకం

మర్కూక్(గజ్వేల్): బయోచార్ సేంద్రియ ఎరువులను సీడ్స్ కంపెనీ రైతులకు ఉచితంగా అందజేయడం అభినందనీయమని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని రైతులకు బయోచార్ సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయోచార్ తక్కువ ఆక్సిజన్ వాతావరణంలో కంటే ఉష్ణోగ్రతలకు పంట అవశేషాలను వేడి చేయడం ద్వారా తయారు చేసిన బొగ్గు మొక్క రూపమన్నారు. నేల నీటిని నిల్వ చేసే సామర్థ్యం, పోషకాలను వినియోగించుకునే సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. కార్యక్రమంలో ఏఓ నాగేందర్‌రెడ్డి, సీడ్స్ కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో ఉచిత వైద్యశిబిరాలు



చేగుంట(తూప్రాన్): జెత్రం తండాలో పరీక్షలు నిర్వహిస్తున్న మెడిసిటీ సిబ్బంది



చిన్నశంకరంపేట(మెదక్): మదూర్ గ్రామంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

చేగుంట(తూప్రాన్): మండలంలోని జెత్రం తండాలో గురువారం మెడిసిటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తండాలోని గిరిజనులకు కంటి సమస్యతో పాటు పలు ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. 132 మందికి పరీక్షలు నిర్వహించగా 32 మందికి పలు సమస్యల నివారణ కోసం ఆపరేషన్‌లు అవసరమని గుర్తించారు. వీరిని మెడిసిటికి తరలించి ఆపరేషన్‌లు నిర్వహించనున్నట్లు గ్రామ ప్రత్యేక అధికారి చిన్నారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడిసిటి వైద్యులు దస్తగిరి, సుచిత్రరెడ్డి, దివిజ సిబ్బంది కుమారస్వామి, నాగారుజన, బాలకృష్ణ, జోత్స్న, తండావాసులు పాల్గొన్నారు.

మదూర్‌లో..

చిన్నశంకరంపేట(మెదక్): జ్వరంతో పాటు కీళ్ల నొప్పులతో మదూర్ గ్రామంలో వంద మందికిపైగా బాధపడుతున్నారని తెలుసుకొని చిన్నశంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. గురువారం మండలంలోని మదూర్ గ్రామంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిసింధు, డాక్టర్ హారిక ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఇచ్చారు. వందమందికి కీళ్లనొప్పులు రావడానికి కారణం చికెన్‌గున్యాగా గుర్తించామని వైద్యులు తెలిపారు. వైరల్ జ్వరానికి పరీక్షలు చేసి మందులు అందించారు.

క్లుప్తంగా

మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

శివ్వంపేట(నర్సాపూర్): ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గంగాయిపల్లిలో బుధవారం రాత్రి జేసీబీతో మట్టి తవ్వకాలు చేస్తు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు తవ్వకాల ప్రాంతానికి వెళ్లగా.. మట్టిని తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ట్రాక్టర్లు సీజ్

పాపన్నపేట(మెదక్): ఎలాంటి అనుమతులు లేకుండా బుధవారం రాత్రి మంజీర నది నుంచి ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు పాపన్నపేట ఎస్సై నరేశ్ తెలిపారు. మండల పరిధిలోని ఎంకెపల్లి శివారులోని మంజీర నుంచి ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

బీజేపీ పట్టణ నూతన కార్యవర్గం

రామాయంపేట(మెదక్): బీజేపీ పట్టణ శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్షుడు భానుచందర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సతీశ్‌రావు, టంకరి లింగం, కుమ్మరి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా అవినాశ్‌రెడ్డి, కార్యదర్శులుగా రొయ్యల వినయ్, సంతోష్, యువమోర్చా పట్టణాధ్యక్షుడిగా పోచమ్మల కన్నయ్య, ఓబీసీ మోర్చా పట్టణాధ్యక్షుడిగా నాగరాజు, కిసాన్‌మోర్చా పట్టణాధ్యక్షుడిగా బైరం సిద్ధంరాంలు, మహిళా మోర్చా పట్టణాధ్యక్షురాలిగా గావు రాధికను ఎన్నుకున్నారు. దళిత మోర్చా పట్టణాధ్యక్షుడిగా కొత్తపల్లి ప్రవీణ్, గిరిజన మోర్చా పట్టణాధ్యక్షుడిగా గుగులోత్ భాస్కర్, పట్టణ కార్యవర్గ సభ్యులుగా సందీప్, నిమ్మల స్వామిని ఎన్నుకున్నారు.

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ



హెచ్‌ఎం నవీన్‌కుమార్‌కు ప్రింటర్ అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలంలోని రామంతపూర్‌తండా ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు, ఉపాధ్యాయుల సౌకర్యార్థం జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రింటర్‌ను బహూకరించారు. సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ గురువారం హెచ్‌ఎం నవీన్‌కుమార్, ఉపాధ్యాయులకు రూ.10 వేలు విలువ జేసే ప్రింటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులను ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఉదయశ్రీ, జీఎంఆర్ విద్యా వాలంటీర్స్ హిమబిందు, పోచాలు పాల్గొన్నారు.

దాడిని ఖండిస్తున్నాం

ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నిజాంపేట(మెదక్): నిజాంపేట గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ కొమ్మాట బాబుపై దాడి చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. నిజాంపేట గ్రామ ఒక దళిత తాజా మాజీ ఉపసర్పంచ్‌పై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ దాడిపై పోలీసులు వెంటనే సమగ్ర విచారణ జరిపి దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ముత్యాల భూపాల్, రాష్ట్ర కార్యదర్శి ఎర్రలింగం, రాజమల్లు, పిల్లుట్ల రాములు, డప్పు శ్రీనివాస్, ఎల్లయ్య, కొమ్మట సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ జాతర ప్రారంభం



ఆలయంలో విశేష అలంకరణలో నల్లపోచమ్మ



గ్రామంలో నుంచి పసుపు బొట్టు ఎదుర్కొస్తున్న గ్రామస్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల పరిధిలోని తునికి నల్లపోచమ్మ జాతర ఘనంగా ప్రారంభం అయింది. గురువారం ఈఓ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శివ్వప్ప, రాజేశ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు గ్రామంలోని వతన్ దారులను ఇంటివద్ద నుంచి మేళ తాళాలతో బొట్టు, పసుపు ఎదుర్కొళ్లు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలు, విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఈఓ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు నీటి వసతి, ఇతర ఏర్పాట్లు కల్పించామని చెప్పారు. ఎండ వేడిమి అధికంగా ఉండటంతో ఆలయం వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా చలువ పందిరి ఏర్పాటు చేశామన్నారు. ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండు వైపుల పోలీసులు చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి బందోబస్త్ చేశారు. వైద్యసిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఆలయ అధికారులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పర్వతాలు, ప్రభాకర్‌చారి, లక్ష్మీనారాయణ తదితరులు ఏర్పాట్లు చేశారు.

ఎమ్మెల్యేకు బహిరంగ క్షమాపణ చెప్పాలి



మెదక్‌జోన్: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



చిన్నశంకరంపేట(మెదక్): మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్దన్

మెదక్‌జోన్: బీఆర్ఎస్ నేత మామిళ్ల ఆంజనేయులు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌పై చేసిన అనుచిత వాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు సురేందర్‌గౌడ్, జీవన్‌రావు, రాజిరెడ్డి హెచ్చరించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ... గడిచిన పది ఏళ్ల కాలంలో బీఆర్ఎస్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలన్నారు. గతంలో మామిళ్ల ఆంజనేయులు కాంగ్రెస్‌లో కొనసాగుతూ పద్మాదేవేందర్ రెడ్డి, హరీశ్‌రావును తిట్టిన విషయాలను గుర్తు చేశారు. డబ్బుల కోసం పార్టీమారి ఎమ్మెల్యేపై అనుచిత వాఖ్యలు చేస్తుంటే చూస్తు ఊరుకునే ప్రసక్తే లేదని మండిపడ్డారు. ఈ విషయంపై విచారణ జరిగిపించి తగు శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి, బొజ్జ పవన్, దేమ యాదగిరి, రమేశ్‌రెడ్డి, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లిపై అనుచిత వ్యాఖ్యలు సరికావు

చిన్నశంకరంపేట(మెదక్): మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మైనంపల్లి హన్మంతరావుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్దన్ అన్నారు. గురువారం నార్సింగి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చి వంద రోజుల కాకముందే ఎమ్మెల్యేపై ఇష్టానుసారం మాట్లాడుతూ.. దూషించడం మంచి పద్ధతికాదన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు చేసిదేమిలేదన్నారు. ఎమ్మెల్యేపై ఇష్టానుసారం మాట్లాడితే బాగుండదని హెచ్చరించారు. వెంటనే ఎమ్మెల్యేకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బాలాజి, నర్సింలుగౌడ్, మల్లేశం ఉన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు

తూప్రాన్: వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు అయిన సంఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని యావపూర్ గ్రామానికి చెందిన సతీష్ అనే యువకుడు బైక్‌పై చేగుంట వైపు నుంచి తూప్రాన్ వస్తున్న క్రమంలో నాగులపల్లి చౌరస్తా వద్ద బైక్ అదుపుతప్పి తలకు తీవ్ర గాయాలయ్యాయి. మరో ఘటన ఘనపూర్ గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రాజయ్య రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజయ్య తలకు తీవ్రగాయాలు అయ్యాయి. 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదాల్లో గాయపడిన ఇద్దరికి తలకు తీవ్రగాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

చదువుతో పాటు సమాజసేవ

గజ్వేల్‌రూరల్: విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో భాగస్వాములు కావాలని గజ్వేల్ ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ధర్మారెడ్డిపల్లిలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 స్పెషల్ క్యాంప్‌ను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయభాస్కర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గణపతిరావు, అధ్యాపకులు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటేశం, ఎంపీటీసీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

వర్గల్‌లో కొలువైన చంద్రమౌళీశ్వరుడు

వర్గల్(గజ్వేల్): వర్గల్ శ్రీవిద్యాసరస్వతి క్షేత్రంలో శ్రీచంద్రమౌళీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం ఉదయం భక్తుల జయజయధ్వానాలు, వేద మంత్రోచ్చరణల మధ్య గురుమదనానంద పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతి యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ చేశారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖర సిద్ధాంతి ఆధ్వర్యంలో వేదపండితులు నరసింహమూర్తి, ఉమామహేశ్వరశర్మ పరివారం స్థాపిత దేవతాపూజలు, గర్తన్యాసాది వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. నూతన ఆలయంలో కొలువైన శ్రీచంద్రమౌళీశ్వరుని భక్తులు దర్శించి పూజలు చేశారు. ఆలయ నిర్మాణదాత అనిల్, అర్చన దంపతులను చంద్రశేఖర సిద్ధాంతి ఆలయం తరపున ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో సంతాన మల్లికార్జున క్షేత్ర వ్యవస్థాపకుడు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ, ఆలయ కమిటీ ప్రతినిధులు యాయవరం రాజశేఖర శర్మ, దాచేపల్లి వెంకటకృష్ణ, ఇరి మల్లారెడ్డి, గంగిశెట్టి సుధాకర్‌గుప్త, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

మైనంపల్లి హన్మంత్ రావు



బాచారంలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మైనంపల్లి హన్మంత్‌రావు

పాపన్నపేట(మెదక్): బాచారం బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు హామీ ఇచ్చారు. గురువారం ఆయన బాచారం గ్రామానికి వచ్చి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధిత వ్యక్తులకు మంచి చికిత్స అందించాలని సంగారెడ్డి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ అనిల్ కుమార్‌ను ఫోన్ ద్వారా కోరారు. అందుకు ఆయన బదులిస్తు, బాధితులను స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. అందరి పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ప్రతీ కుటుంబానికి తన వంతు సహాయం చేస్తానని స్పష్టం చేశారు. ఆయన వెంట ఏడుపాయల మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు గౌస్, ఎంపీటీసి శ్రీనివాస్, శ్రీనివాస్ చౌదరి, పవన్, పరశురాం, నరేందర్‌గౌడ్, కిషన్ రెడ్డి ఉన్నారు.

విద్యార్థులతో నీరు మోపిస్తున్న టీచర్లు



రాజ్యాతండాలో బోరు నుంచి నీళ్లు తీసుకెళ్తున్న విద్యార్థులు

చిన్నశంకరంపేట(మెదక్): పాఠశాలకు చదువుకునేందుకు వస్తున్న విద్యార్థులతో వ్యవసాయ బోరు నుంచి పాఠశాలకు నీరు మోపిస్తున్న వైనం మండలంలోని కామారం రాజ్యాతండాలో చోటు చేసుకుంది. నిత్యం పాఠశాల విద్యార్థులతో బోరు మోటార్ నుంచి బిందెలతో నీళ్ల మోపిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. నీటి కోసం బోరు వద్దకు వచ్చే క్రమంలో ఏదైన జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. చదువుకునేందుకు వచ్చే విద్యార్థులతో పనులు చేయించడమేమిటని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యా శాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు.

కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలు

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక: వంద రోజుల కాంగ్రెస్ పాలనలో ఎండిన పంటలు, కరెంట్ కోతలే మిగిలాయని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం దుబ్బాకలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి మెదక్ జిల్లా గులాబీ అడ్డా అని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. శుక్రవారం దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం పట్టణంలోని రజనీకాంత్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందన్నారు. సమావేశానికి ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ హాజరవుతున్నారన్నారు.

సేంద్రియ సాగులో బయోచార్‌పాత్ర కీలకం

మర్కూక్(గజ్వేల్): బయోచార్ సేంద్రియ ఎరువులను సీడ్స్ కంపెనీ రైతులకు ఉచితంగా అందజేయడం అభినందనీయమని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని రైతులకు బయోచార్ సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయోచార్ తక్కువ ఆక్సిజన్ వాతావరణంలో కంటే ఉష్ణోగ్రతలకు పంట అవశేషాలను వేడి చేయడం ద్వారా తయారు చేసిన బొగ్గు మొక్క రూపమన్నారు. నేల నీటిని నిల్వ చేసే సామర్థ్యం, పోషకాలను వినియోగించుకునే సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. కార్యక్రమంలో ఏఓ నాగేందర్‌రెడ్డి, సీడ్స్ కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీటిని అందించాలి

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విజయభాస్కర్



క్లోరినేషన్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పెద్దశంకరంపేట(మెదక్): ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విజయ్‌భాస్కర్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, మిషన్ భగీరథ వాటర్‌మెన్‌లకు తాగునీటి షాంపిల్స్ సేకరణపై అవగాహన కల్పించారు. ఆయా ట్యాంకుల నుంచి మూడు రకాలుగా షాంపిల్స్‌ను సేకరించి, రికార్డులో పొందుపర్చాలన్నారు. క్లోరినేషన్ తప్పకుండా చేపట్టాలని, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీలకు క్లోరోసిప్ పరికరాలను అందజేశారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఈ రమేశ్, ల్యాబ్ సిబ్బంది రమేశ్, వర్క్‌ఇన్స్‌పెక్టర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి



చిట్కుల్‌లో ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఆనంద్

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఉపాధికూలీ పనులు బాగానే జరుగున్నప్పటికీ, కూలీల సంఖ్య మరింత పెంచాలని ఎంపీడీఓ ఆనంద్ అన్నారు. గురువారం ఆయన చిలప్‌చెడ్ మండలం చిట్కుల్ గ్రామంలో గల పల్లె ప్రకృతి వనం, నర్సరీలతో పాటు ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవితాపం కారణంగా పల్లె ప్రకృతివనం, నర్సరీల్లో మొక్కలు వాడిపోకుండా రోజుకు రెండు సార్లు నీళ్లు పట్టాలన్నారు. వర్షకాలం ప్రారంభమయ్యే నాటికి మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాల ని వివరించారు. అదేవిధంగా ఉపాధికూలీలు తమ పనుల కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



టి.లింగంపల్లి వద్ద లీకేజీ అవుతున్న నీళ్లు

పైపులైన్ లీకేజీ

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విజయభాస్కర్

రేగోడ్(మెదక్): మండలంలోని టి.లింగంపల్లి సమీపంలో తాగునీటి సరఫరా పైపులైన్ లీకేజీ అయిందని గ్రామస్తులు గురువారం తెలిపారు. లీకైన నీళ్ల కలుషితం అవుతున్నాయని, సుమారు వారం రోజులు అవుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. కలుషితమైన నీళ్లను తాగితే వ్యాధులు వచ్చే ప్రమాదం లేకపోలేదని చెప్పారు. కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవికుమార్‌ను వివరణ కోరగా.. నెదర్లాండ్ అటెష్టెడ్ పోగ్రాం (ఎన్ఏపీ) పథకం పైపులు ఉండొచ్చని తెలిపారు. పరిశీలించి లీకేజీని సరి చేయిస్తానని చెప్పారు.

పార్టీ నాయకులను కలిసిన కాంగ్రెస్ అభ్యర్థి



నీలంమధును సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్: కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలంమధు గురువారం పార్టీ నాయకులను కలిశారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయానికి నీలం మధు వచ్చి అక్కడ ఉన్న నాయకులను మర్యాద పూర్వకంగా కలిసి పలువురిని సన్మానించారు. కాగా పార్టీ అధిష్టానం నీలంమధును అభ్యర్థిగా ప్రకటించినందున డీసీసీ తాత్కాలిక అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ రాజిరెడ్డితో పాటు పలువురు నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనను పార్టీ మెదక్ స్థానానికి అభ్యర్థిగా ప్రకటించినందున పార్లమెంటు స్థానం పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని పార్టీ నాయకులను మర్యాద పూర్వకంగా కలుస్తున్నానని, అందులో భాగంగా నర్సాపూర్ వచ్చానని తెలిపారు.

రామాయంపేటలో నేటి నుంచి పెద్దమ్మ జాతర



పెద్దమ్మ ఆలయం



ఆలయంలో కొలువైన అమ్మవారు

రామాయంపేట(మెదక్): రామాయంపేటలోని పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం ఈనెల 29, 30 తేదీల్లో నిర్వహించనున్నారు. 29న బోనాల ఊరేగింపు, ఒగ్గు కథా కాలక్షేపం, 30న అన్నదానం, బండ్ల ఊరేగింపు, ఇతర కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు ముదిరాజ్ సంఘం వారు తెలిపారు. ఈ ఉత్సవాలకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, ఇతర నాయకులు హాజరవుతారన్నారు.

పల్లెల్లో ఉచిత వైద్యశిబిరాలు



చేగుంట(తూప్రాన్): జెత్రం తండాలో పరీక్షలు నిర్వహిస్తున్న మెడిసిటీ సిబ్బంది



చిన్నశంకరంపేట(మెదక్): మడూర్ గ్రామంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

చేగుంట(తూప్రాన్): మండలంలోని జెత్రం తండాలో గురువారం మెడిసిటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తండాలోని గిరిజనులకు కంటి సమస్యతో పాటు పలు ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. 132 మందికి పరీక్షలు నిర్వహించగా 32 మందికి పలు సమస్యల నివారణ కోసం ఆపరేషన్‌లు అవసరమని గుర్తించారు. వీరిని మెడిసిటికి తరలించి ఆపరేషన్‌లు నిర్వహించనున్నట్లు గ్రామ ప్రత్యేక అధికారి చిన్నారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడిసిటి వైద్యులు దస్తగిరి, సుచిత్రరెడ్డి, దివిజ సిబ్బంది కుమారస్వామి, నాగారుజన, బాలకృష్ణ, జోత్స్న, తండావాసులు పాల్గొన్నారు.

మడూర్‌లో..

చిన్నశంకరంపేట(మెదక్): జ్వరంతో పాటు కీళ్లనొప్పులతో మడూర్ గ్రామంలో వంద మందికిపైగా బాధపడుతున్నారని తెలుసుకొని చిన్నశంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. గురువారం మండలంలోని మడూర్ గ్రామంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిసింధు, డాక్టర్ హారిక ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఇచ్చారు. వందమందికి కీళ్లనొప్పులు రావడానికి కారణం చికెన్‌గున్యాగా గుర్తించామని వైద్యులు తెలిపారు. వైరల్ జ్వరానికి పరీక్షలు చేసి మందులు అందించారు.